ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/43/2024

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 29.05.2024 (బుధవారం) నుండి 02.06.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 45 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 32 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (28.05.2024 మధ్యాహ్నం 0100 గంటల నుండి 31.05.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చును మరియు తరువాత రెండు రోజులు 31.05.2024 ఉదయం 0830 గంటల నుండి 02.06.2024 ఉదయం 0830 గంటల వరకు రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **వర్షాధారపు పంటలను సరైన సమయంలో విత్తుకోడానికి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు సేకరించుకోవాలి.**
- **ఇప్పటి వరకు కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వేసవి దుక్కులు చేయని రైతులు వేసవి దుక్కులు చేసుకోవాలి.**
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది కాబట్టి ఆ కాయలను కూడా తోటలో నుండి తీసివేయాలి.
- మట్టి నమూనాలను సేకరించి నేల లోని పోషక విలువల సమాచారం కొరకు మట్టి నమూనాలను పరిక్ష చేయించుకోగలరు.
- ఇప్పటి వరకు కురిసిన వర్షాలను ఉపయోగించుకొని రైతులు పచ్చిరొట్ట పైరును (జీలుగ, జనుము మరియు పెసర) వేసుకోవాలి.
- క్రొత్త పండ్ల తోటలు పెట్టడానికి గుంతలు త్రవ్వుకోవాలి.

**వరి**

- నీటి వసతి ఉండి వరి సాగు చేసే రైతులు దీర్ఘకాలిక రకాలను ఉపయోగించుకొని వరి నారుమడి పోసుకోవడానికి ఇది అనుకూల సమయం.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి